క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

కోదాడ అర్బన్: కోదాడలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న సూర్యాపేటలో తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద బృందం గీతాలాపనలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. వీరు ఈ నెల 9, 10 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తెలుగు అధ్యాపకుడు వేముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు జి.శ్రీనివాస్, జ్యోత్స్న, దేవమణి, బేగం, లక్ష్మీనారాయణ, గురవయ్య, వాసు, యాదగిరి, లలిత, రమేష్‌శర్మ, రమేష్, తిరుమల గోపికృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అభినందన



ఉపాధ్యాయులను అభినందిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు

మఠంపల్లి : మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన బక్కమంతులగూడెం యూపీఎస్ ఉపాధ్యాయులు అనీల్‌కుమార్, ఎస్‌కే మస్తాన్‌లను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ బేత విజయకుమారివెంకటరెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, ఉపాధ్యాయులు మెమోంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మీరావలి, ఉపాధ్యాయులు సీతారాములు, మమత ఉన్నారు.

క్విజ్‌లో తేజ విద్యార్థులకు ప్రథమ స్థానం



జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో మాస్టర్ హరీష్, తదితరులు

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని గీతం యూనివర్సిటీలో మంగుళూరుకు చెందిన మణిపాల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ స్థాయిలో శుక్రవారం తెలంగాణ, ఏపీ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. తంపీ క్విజ్ ఆన్ ద బ్రీచ్ పేరిట చరిత్ర, క్రీడలు, వినోదం, వ్యాపార అంశాలపై ఈ క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ 9వ తరగతి విద్యార్థులు షేక్.రేహాన్, మిథున్‌సాయిలు 550 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచి 14వ తేదీన మంగుళూరులో జరిగే జాతీయ స్థాయి ఫైనల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు క్విజ్ మాస్టర్ హరీష్ బహుమతులు అందజేశారు.

ఘనంగా సహస్ర కుంకుమార్చన



సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్ర కుంకుమార్చనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లో జరిగే కేటీఆర్ బహిరంగ సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బీజేపీ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మీద రాళ్ల దాడి చేస్తుంటే అడ్డుకోలేని పోలీస్ యంత్రాంగం చిన్న దొర కేటీఆర్ బహిరంగ సభకు వస్తున్నాడని అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, పవన్, ప్రవీణ్, సైదులు, కిరణ్ ఉన్నారు.

కేటీఆర్ సభ విజయవంతం

- అభివృద్ధి పనులను ప్రారంభించి, సభలో ప్రసంగించిన మంత్రి కేటీఆర్
- హాజరైన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు



ఫణిగిరి గుట్ట వద్ద డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించి, మాట్లాడుతున్న మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎంపీలు ఉత్తమ్, బడుగుల, ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న బహిరంగ సభ సక్సెస్ అయింది. నిర్ణీత సమయానికి కొంత ఆలస్యంగా సభ ప్రారంభమైనా.. ప్రజలకు విసుగురాకుండా కళాకారులు ఆటపాటలతో అలరించారు. మధ్యాహ్నం వరకు సభా ప్రాంగణంతో పాటు ఆ ప్రాంతానికి వెళ్లే రహదారులన్నీ ప్రజలతో నిండిపోయాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలివచ్చారు. పట్టణంలో దాదాపు 700 మంది వివిధ ప్రాంతాలకు చెందిన పోలీస్ అధికారులు, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రుల రాకతో పట్టణంలోని పలు చోట్ల గులాబీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. దీంతో పర్యటన రహదారులన్నీ గులాబీమయంగా మారాయి. స్వల్ప ఘటనలు మినహా సభ ఆద్యంతం ప్రశాంతంగా ముగిసింది.

ఫొటోలు తీసేందుకు..

కాగా మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలు శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్న సమయంలో పలువురు అభిమానులు ఫొటోలు తీసేందుకు ఎగబడ్డారు. మీడియా ఫొటోగ్రాఫర్లతో పాటు ఇతరులు కూడా తోసుకుంటూ ముందుకు వచ్చారు. ఇదిలా ఉండగా మంత్రి కేటీఆర్‌ను కలిసేందుకు, కరచాలనం చేసేందుకు, ఫొటోలు దిగేందుకు పలువురు ఉత్సాహం చూపించారు. అయినా విసుగు చెందకుండా మంత్రి వారికి సానుకూలంగా స్పందించారు.

మంత్రికి వినతిపత్రాలు..

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు మంత్రి కేటీఆర్‌ను కలిసి సన్మానించి, తమ సమస్యలు విన్నవించారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు.

మందస్తు అరెస్టులు..

మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో పోలీసులు పలువురిని తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించిన అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వదలిపెట్టారు.

కేసీఆర్ నాయకత్వంలో హుజూర్‌నగర్ అభివృద్ధి

- ఉత్తమ్ ఏనాడైనా పేదలను ఆదుకున్నారా!
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కొందరు నాయకులు బదనామ్ చేయాలని ప్రెస్ స్టేట్‌మెంట్లు, ప్రెస్‌మీట్లు పెడుతున్నారని విమర్శించారు. ఉత్తమ్ అనే నాయకుడు ఎవరినైనా ఆదుకున్నాడా అని ప్రశ్నించారు. గతంలో రోడ్ల మీద నాట్లు పెట్టి ఫొటోలు దిగిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో రోడ్లు, డ్రైన్‌లు, తండాలకు రోడ్లు వేసుకున్నామని చెప్పారు. అన్ని గ్రామాలకు లింక్ రోడ్లు వేశామని, ఏ గ్రామానికి పోవాలన్నా 20 నిమిషాల్లో పోవచ్చని తెలిపారు. మేళ్లచెరువు శివాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఈ జాతరను రాష్ట్ర జాతరగా ప్రకటించాలని కోరారు. జాన్‌పహాడ్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే కోరారు. హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధికి మరో రూ.20 కోట్లు కేటాయించాలని కోరారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో మంత్రి కేటీఆర్ ప్రచారంతో తనకు 50 వేల మెజార్టీ వచ్చిందని చెప్పారు. హుజూర్‌నగర్, నేరేడుచర్లకు ఇండోర్ స్టేడియంలు మంజూరు చేయాలని అభ్యర్థించారు. మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు పెట్టాలంటే మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లో భూమి అందుబాటులో ఉందని అన్నారు.



ట్రెజరీ ఆఫీస్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక



ట్రెజరీ ఆఫీస్ స్టాఫ్‌తో మంత్రి కేటీఆర్



మంత్రి కేటీఆర్‌ను కలిసిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు



సభలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



ట్రెజరీ ఆఫీస్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



ఎమ్మెల్యే సైదిరెడ్డితో వేదికపై చర్చిస్తున్న మంత్రి కేటీఆర్

కేటీఆర్ సభకు తరలివెళ్లిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో జరిగిన మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాలు, తండాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, మాజీ ఎంపీపీలు కె.లక్ష్మీవెంకటనారాయణ, కొండానాయక్, బ్రహ్మారెడ్డి, కృష్ణంరాజు, నవీన్‌నాయక్ తదితరులున్నారు.

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లో జరిగిన కేటీఆర్ సభకు నేరేడుచర్ల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

గరిడేపల్లి : హుజూర్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సభకు ఎమ్మెల్యే సైదిరెడ్డి పిలుపుమేరకు గరిడేపల్లి మండలం నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం తరలివెళ్లారు.

అక్రమ నిర్మాణంపై పట్టింపేదీ!

కోదాడ : మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఎలాంటి అనుమతులు లేకుండా మూడవ అంతస్తు నిర్మాణం జరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రధాన రహదారిపై నిర్మాణం జరుగుతున్నా కనీస రక్షణ చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. రోడ్డు మీద వెళ్తున్న వారిపై దుమ్ము ధూళి పడుతుందని చెప్పినా నిర్మాణదారుడు వినిపించుకోవడం లేదని అంటున్నారు. ఇదే విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చామని చెప్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

అయ్యప్ప సన్నిదానంలో మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిదానంలో మాలధారులకు శుక్రవారం దాతలు డాక్టర్ జాస్తి సుబ్బారావు కోటేశ్వరమ్మ, మడిగెల నాగేంద్ర ముణెమ్మ దంపతులు అన్నదానం నిర్వహించారు. 450 మంది మాలధారులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సూర్యారెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

పేదింటి కబడ్డీ క్రీడాకారుడికి 'ఓజో' చేయూత



నర్సింహనాయక్‌ను అభినందిస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

మఠంపల్లి : మండలంలోని రామచంద్రాపురంతండాకు చెందిన పేదింటి కబడ్డీ క్రీడాకారుడు మాలోతు నరసింహనాయక్‌కు ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు చేయూతనందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నరసింహను అభినందించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహనాయక్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్న తాను కష్టపడి కబడ్డీ క్రీడలో రాణిస్తూ.. గత నెలలో జరిగిన జాతీయ పోటీలలో ప్రతిభ కనబరిచి నాల్గవ ఇండో- నేపాల్ ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యానని తెలిపాడు. ఆర్థికస్తోమత లేని తాను పోటీలో పాల్గొనేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పిల్లుట్ల రఘుకి వివరించినట్లు పేర్కొన్నారు. దీంతో తాను ఆప్యాయంగా మాట్లాడి అన్నింటికి తానున్నానని కబడ్డీ క్రీడలో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నట్లు తెలిపారు. నేపాల్‌తో పాటు మలేషియాలో జరిగే అంతర్జాతీయ కబడ్డీ పోటీలలో కూడా అర్హత సాధించాలని ఆశీర్వదించినట్లు చెప్పారు. ఆయన వెంట ఓజో సభ్యుడు కాకునూరి శివారెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గరిడేపల్లి : మండలంలోని కాచవారిగూడెం గ్రామానికి చెందిన కొప్పోజు వెంకయ్యచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు బాధిత కుటుంబానికి పంపించిన రూ. 5 వేలు, 50 కేజీల బియ్యాన్ని శుక్రవారం ఆ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దాసోజు రమేష్‌చారి, దాసోజు మహేష్‌చారి, యల్లావుల శివశంకర్, బొమ్మకంటి సైదులు ఉన్నారు.

బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం



మాట్లాడుతున్న నియోజకవర్గ పాలక్ మల్లేశం

పాలకవీడు : రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ పాలక్ దాసరి మల్లేశం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 302 బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. పార్టీ బలోపేతానికి ఒక్కో బూత్‌కు 22 మందితో కమిటీ వేయనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రభారీ కర్నాటి ధనుంజయ, కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, చిన్న లాజరు, సైదానాయక్, అరుణ్‌నాయక్, ఉపేంద్రచారి, లక్ష్మణ్‌నాయక్, నాగరాజు పాల్గొన్నారు.

పోలీస్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నడిగూడెం : ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. 1600, 800 మీటర్ల పరుగు పోటీలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెయిన్స్‌లో అవకాశం కల్పించాలని కోరారు. ప్రిలిమ్స్ రాతపరీక్షలో తప్పు ప్రశ్నలకు ఏడు మార్కులు కలపాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికుమార్, డీవైఎఫ్‌ఐ మండల నాయకుడు కొరట్ల బ్రహ్మయ్య, నవీన్‌కుమార్, రాంబాబు, ప్రశాంత్, వంశీ పాల్గొన్నారు.

రామయ్య మృతి పార్టీకి తీరని లోటు



తాళ్ల మల్కాపురంలో రామయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని తాళ్ల మల్కాపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత రాతికింది రామయ్య గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రామయ్య మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామయ్య కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్రను పోషించడంతో పాటు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. రామయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం రామయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, త్రిపురం అంజన్‌రెడ్డి,వయిడమర్రి రంగనాథ్, పెండెం ముత్యాలు, రామాంజిగౌడ్, చాంద్, కృష్ణ, పరమేష్, సందీప్, వెంకటనర్సయ్య, సైదులు, శివనాయక్ తదితరులున్నారు.

వేతనాలకు ఓకే..

- కామాటీలకు ఐదు నెలల జీతాలు చెల్లించాలని మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం
- పనిలో కొనసాగించాలని కార్మికుల, దళిత సంఘాల ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

కోదాడ : మున్సిపాలిటీలో గడిచిన ఐదు నెలలుగా వేతనాలు లేకుండా పనిచేస్తున్న తాత్కాలిక కార్మికుల జీతాల సమస్యపై శుక్రవారం కోదాడ మున్సిపాలిటీలో జరిగిన అత్యవసర సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 22 ఆగష్టు నుంచి డిసెంబర్ వరకు పనిచేసిన 70 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలల కాలానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించడానికి కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జనవరి నెలలో దినసరి వేతనంపై 70 మంది కార్మికులను తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో కమిషనర్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా..

మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వడంతో పాటు వారిని పనిలో కొనసాగించి, రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాలు, తాత్కాలిక కార్మికులు శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతబాబు మాట్లాడుతూ.. కార్మికులను తొలగించవద్దని, వారిని పనిలోకి తీసుకోవడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కోర్టులో పిటీషన్ వేసిన కౌన్సిలర్ వెంటనే దానిని ఉపసంహరించుకోవాలని కోరారు. కాగా పోలీసులు కల్పించుకొని ధర్నాను విరమింపజేశారు.

పిటీషన్ ఉపసంహరించుకోవాలని..

ఇదిలా ఉండగా తమ నియామకంపై కోర్టుకు వెళ్లిన సీపీఐ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఇంటి ఎదుట కొంతమంది తాత్కాలిక కార్మికులు, దళిత నాయకులు ధర్నా నిర్వహించారు. వెంటనే కోర్టులో వేసిన పిటీషన్ ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



కోదాడఅర్బన్ : వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మునగాల : స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం కోరారు. ఈమేరకు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మునగాల తహసీల్దార్ జి.కృష్ణనాయక్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలకనుగుణంగా వారికి కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కీమ్ వర్కర్లు ఎల్.స్వప్న, జి.ధనలక్ష్మి, బి.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కోదాడరూరల్ : మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు నెల వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. పీఎఫ్, ఈఎస్‌ఐతో పాటు గ్రాడ్యుటీ, సామాజిత భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లకు ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్.గీత, నర్సయ్య, సుగుణమ్మ, సంధ్య, నారాయణమ్మ, ధనలక్ష్మి, మాణిక్యం, నాగమణి, రహిమాన్‌బేగం ఉన్నారు.

కనీస వేతనం రూ. 25వేలు ఇవ్వాలి

కోదాడఅర్బన్ : స్కీం వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం రూ. 25 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం ముత్యాలు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట స్కీం వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎల్‌డీఏ ప్రమీలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం, ఆశ, అంగన్‌వాడీ ఇతర రంగాల కార్మికులకు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే వారికి కనీస వేతనం, మధ్యాహ్నం భోజన బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గురజాల తిరపతమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, కుసుమ, సైదమ్మ, సావిత్రమ్మ, బుజ్జి, అండాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మధ్యాహ్న భోజనం స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల మధ్యాహ్న భోజనం వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి సుప్రీం కోర్టు కనీసం రూ. 26వేల వేతనం చెల్లించాలని తీర్పు ఇస్తే తెలంగాణలో రూ. 8500 చెల్లించడం దారుణమన్నారు. సమావేశంలో సైదులు, వెంకటరమణ, నాగమ్మ, సునీత, సీతమ్మ, మరియమ్మ తదితరులున్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

మునగాల : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 11న నిర్వహించబోయే కేజీబీవీ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలో నాన్ టీచింగ్ వర్కర్లు అధిక సంఖ్యలో పల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి నాగమణి కోరారు. శుక్రవారం స్థానిక కేజీబీవీలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల జీవన స్థితిగతులు దిగజారిపోతున్నాయని, తమకు కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. కేజీబీవీలు అప్‌గ్రేడ్ చేసినప్పటికి సిబ్బందిని నియమించకపోవడంతో తమపై పనిభారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్‌కార్డులు కూడా లేవని తెలిపారు. కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్లు లలిత, మంగమ్మ, మాధవి, మౌనిక, సుజాత, సరోజని పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



మునగాలలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : మండల కేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ (టీపీఈటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండాది సైదులు గౌడ్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సైదారాజు, మల్లోజు జనార్దన్ చారి, సైదులుగౌడ్, బాజోజు తిర్పతాచారి, మేకపోతుల నాగయ్య, పెండెం కాశయ్య, మహేష్, ఇమానేల్, సత్యం, గోవర్ధనాచారి, ప్రవీణ్ గౌడ్, అనీల్, పుల్లయ్యగౌడ్ తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణలో శుక్రవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులతో కలిసి ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నలపాటి ప్రమీల, పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, పీఆర్టీయూ నాయకులు వీరబాబు, కాసాని నాగేశ్వరరావు, మధుబాబు, బానోతు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, రవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి భూతం జ్యోతి, ఉపాధ్యాయులు ఫాతిమా బేగం, జ్యోతి, పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.